బీఆర్ఎస్ కార్యక్రమాలపై మాస పత్రిక

వాసవి కిరణాలు మాసపత్రికనుఆ విష్కరిస్తున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 15 : ఈనెల 17వ తేదీన మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 'వాసవి కిరణాలు' తెలుగు మాస పత్రికను గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పట్టణంలో విడుదల చేశారు. ఎంపీపీ గుంతమౌనిక, మాజీ వైస్ ఎంపీపీ గుంతమల్లేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ముఖ్య కార్యక్రమాలపై ఈ తెలుగు మాస పత్రికను రూపొందించినట్లు వారు తెలిపారు. అనంతరం మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి భార్య అనారోగ్యానికి గురికాగా ఆమెను పరామర్శించారు. అనంతరం సంకిరెడ్డిపల్లి ఎంపీటీసీ రంగారెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, ప్రశాంత్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఆకుల శ్రీను, రాములుయాదవ్, భాస్కర్, భీంరెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌అధి కారులకువా ర్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

ఫైరింగ్ శిక్షణలో డీఎస్పీతో మాట్లాడుతున్న ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 : తెలంగాణ రాష్ట్ర పోలీస్ టెన్త్ బెటాలియన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టిస్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి ప్రారంభించారు. వనపర్తి డీఎస్పీ ఆనంద్‌రెడ్డి ఏకే 47 , 9ఎంఎం ఫిస్టర్, 9ఎంఎం కార్బన్, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ వెపన్‌తో ఫైరింగ్ చేశారు. ఈ ఫైరింగ్‌లో ఎస్పీ , డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సీఐ నాగభూషణం, రత్నం, శివకుమార్, ఆర్ఐ అప్పలనాయుడు, శ్రీనివాస్, మధుసూదన్, రవిపాల్‌తో పాటు జిల్లాలోని ఎస్సైలు, ఆర్ఎస్సైలతోపాటు 426 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనారని ఎస్పీ చెప్పారు.

పాఠశాలనుపరి శీలించినడీఈవో

గోపాల్‌పేటవిదా ర్థులతో మాట్లాడుతున్నడీ ఈవో గోవిందరాజులు

గోపాల్‌పేట, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో గోవిందరాజులు గురువారం పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక క్లాసులు ఏ విధంగా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను రాబట్టేందుకు పలు అంశాలపై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. పరీక్షలకు కేవలం నెల మాత్రమే సమయం ఉన్నందున సమయం వృథా చేయకుండా ప్రతి సబ్జెక్టు టైం టేబుల్ ఏర్పరుచుకొని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రోజు ఉదయం రాగి జావా, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్పెషల్ క్లాసుల విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి 10/10 జీపీఏ సాధించే విధంగా చదవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ సీఆర్‌పీ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

గట్టు, ఫిబ్రవరి 15 : విద్యుదాఘాతంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని తుమ్మలచెర్వులో బుధవారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మల్లి కార్జున్ పొలానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. కాగా గురువారం ఉదయం వరకు రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలానికి వెళ్లి చూశారు. కాగా ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఏర్పాటుచేసిన ఎర్త్ వైర్ వద్ద బోర్లా పడి మృతి చెందినట్లు వారు గుర్తించారు. తన కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నాయని తల్లి సువర్ణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ప్రమాదంలో జార్ఖండ్ వాసి మృతి

గోపాల్‌పేట, ఫిబ్రవరి 15 : విద్యుదాఘాతంలో జార్ఖండ్ వాసి మృతి చెందిన ఘటన రేవల్లి మండలంలోని తల్పునూర్‌లో చోటు చేసుకున్నది. ఎస్సై తిరుపతిరెడ్డి కథనం మేరకు జార్ఖండ్‌కు చెందిన పీరాలాల్ తూరి (28) కాంట్రాక్టు పనిపై వచ్చి బుధవారం గ్రామ సమీపంలో 220 కేవీ లైన్ విద్యుత్ లైన్‌పై ఓసీజీ వైర్ ఇన్‌స్టాల్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి వరుస తమ్ముడైన కరణ్ తూరి గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసునమోదు చేసిన పోలీసులు రేవల్లి ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బందువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

SAI KRISHNA COLLEGE OF MBA
METPALLY, WANAPARTHY - 509 103, WANAPARTHY – DISTRICT, T.S.
(Affiliated to Palamuru University & Approved By AICTE. – NEW DELHI)
Invites Applications from Suitable Candidates for the post of
1.**Associate professor-2** :Ph.D (with 5 years Experience) of which 2 years Post Ph.D Experience is desirable)
Pay as per "AICTE" Norms. Applications should reach us on or before Feb-22 2024,at 47-94, near Saibaba Temple Pangal road Metpally Wanaparthy.
Contact: **8008002715,8008004095** E-Mail ID: skpgcwnp@gmail.com

బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, గిరిజన నాయకులు

వనపర్తి,ఫిబ్రవరి 15 : బంజారాలకు ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ అని, ఆయన చూపిన సన్మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. రాజపేట శివారులోని జిల్లా గిరిజన భవన్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు, భోగ్ బండార్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా గిరిజన నాయకులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం భోగ్ బండార్ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంజారాలు సేవాలాల్ చూపిన మార్గంలో పయనించి ఉన్నత చదువుల చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే, అదనపు లోకల్ బాడీ కలెక్టర్, గిరిజన నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, గిరిజన నాయకులు, మహిళలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, ఫిబ్రవరి 15 : మండలంలోని వడ్డెవాట తండా, నాచారంపేట గ్రామాల్లో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెవాట తండాలోని వేముల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని సేవాలాల్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, రాంలాల్‌నాయక్, వెంకటేశ్, త్యాగరాజ్, లింగానాయక్, ఈశ్వర్‌నాయక్, మోహన్‌తేజ, రవి, గిరిబాబు, మన్యంనాయక్, శివనాయక్, శంకర్‌నాయక్, సిద్ధునాయక్ పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో..

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15: లంబాడాల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నర్సింహశర్మ, మండ్ల దేవన్ననాయుడు, గంధం నాగరాజు, బాలేమియా, చంద్రునాయక్, జాత్రునాయక్, చంద్రశేఖర్‌నాయక్ ఉన్నారు.



సంత్ సేవాలాల్ జయంతి వేడుకలో పాల్గొన్నకలె క్టర్, ఎమ్మెల్యే, గిరిజన నాయకులు

ఎంపీ ఎన్నికలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 15 : వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు కావాల్సిన ఈవీఎంల పంపిణీలతోపాటు ఓట్ల లెక్కింపునకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. చిట్యాల తూర్పు తండా శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంలను గురువారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంల పంపిణీతో పాటు వనపర్తి, జోగులాంబ గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కూడా ఇక్కడే నిర్వహిస్తారని తెలిపారు. అందుకు అనుగుణంగా గోదాంలో స్ట్రాంగ్ రూమ్ లెక్కింపునకు 20-24 టేబుల్‌ల ఏర్పాటు చేసేవిధంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మీడియా కేంద్రంతో పాటు పోలీస్ సెక్యూరిటీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పర్యవేక్షణలో అర్‌అండ్‌బీ కార్యనిర్వహక ఇంజినీర్ దేశ్యానాయక్, సీ సెక్షన్ సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డి, డీఎస్‌వో శ్రీనాథ్, అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలోని సాంకేతిక నిపుణులు తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. న్యూఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల కమిషన్ కలెక్టరేట్‌లో సాంకేతిక నిపుణులు, రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి, సాంకేతిక సిబ్బందికి వీసీ ద్వారా గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నికల్లో సాంకేతికత మరింత పెరిగిందన్నారు. పారదర్శకత కోసం సీ విజిల్ యాప్ నిర్వహణ, ఈఎస్ఎంఎస్ వంటి యాప్‌లతో పాటు , మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, సువిధ ద్వారా పారదర్శక నిర్వహణ కోసం ఆన్‌లైన్ ద్వారా అమలు చేయడం పర్యవేక్షణ చేస్తారన్నారు. ఈఎస్ఎంఎస్, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని వల్ల సీజర్ విషయాలు రిపీట్ కాకుండా ఉండడానికి దోహద పడుతుందన్నారు. సీ విజిల్, సువిధ వంటి యాప్‌లపై సాంకేతిక సిబ్బంది , రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చి అనుమానాల నివృత్తి చేశారన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వెలియన్ టీం ద్వారా సీజ్ చేసిన సీజింగ్ అమౌంట్‌ను క్లియిర్ చేయడం, ఫిర్యాదులు మళ్లీ మళ్లీ రిపీట్ కాకుండా యాప్‌ను ఆధునీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో న్యూ ఢిల్లీ నుంచి వీసీ ద్వారా సంతోష్ పోతారియా, సౌరబ్ రాయ్, ఆన్‌లైన్ శిక్షణ అందించారు.

గోదాంలోవస తులనుతె లుసుకుంటున్నకలె క్టర్ నందలాల్ పవార్

బడీడు పిల్లలు బడిలో ఉండాలి: ఎస్పీ

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 15 : బడీడు పిల్లల బడిలో ఉండే విధంగా పిల్లల తల్లిదండ్రులు చొరవ చూపాలని ఎస్పీ రితి రాజ్ పేర్కొన్నారు. పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారుల చొరవతో చదువు మానేసిన ఇద్దరు విద్యార్థులను గుర్తించి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం చేర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్‌ను తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకొని వారిని బడికి పంపించాలన్నారు. ఇంకా మీ పరిసర ప్రాంతాల్లో విద్యకు దూరంగా ఉన్న పిల్లలుంటే వెంటనే చెల్డ్ వెల్ఫేర్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఆలయంలో చోరీకి యత్నం

కొత్తకోట, ఫిబ్రవరి 15 :గుర్తు తెలియని దుండగులు ఆలయంలో చోరీకి యత్నించిన ఘటన మండల కేంద్ర సమీపంలోని వెంకటగిరి భూలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం ఆలయ తలుపులు పగులగొట్టి హుండీని పక్కకు నెట్టారు. ఆలయంలోని సీసీ కెమెరాలను కూడా దొంగలు పక్కకు పెట్టారు. గురువారం ఉదయం తాళం పగులగొట్టిన విషయాన్ని వాచ్‌మెన్ గుర్తించి ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా క్లూస్ టీమ్ రంగంలోకి దిగి ఆధారాలను సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

హైదరాబాద్‌కు తరలిన పీజీటీలు

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 15 : గురుకుల సొసైటీలకు కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయ, అధ్యాపక అభ్యర్థులు సీఎం రేవంత్‌రెడ్డి నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు గురువారం హైదరాబాద్ తరలివెళ్లారు. జిల్లా నుంచి 40మంది ఎంపిక కాగా అందులో 10 మంది హైదరాబాద్‌లో ఉండడంతో మిగతా వారిని కలెక్టరేట్ నుంచి బస్సుల్లో తరలించారు. ఈ బస్సులను అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ జెండా ఊపి ప్రారంభించారు. అధికారులు శ్వేత ప్రియదర్శిని, రమేశ్‌బాబు ఉన్నారు.

చిరుత సంచారం

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 15 : కొన్నిరోజులుగా మండలకేంద్రంతోపాటు మండలంలోని చుట్టు పక్కల గ్రామాల్లో చిరుత సంచారంతో ప్రజలు బెంబెలెత్తిపోతున్నారు. పర్వతాపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి సమీపంలోని గుట్టకు ఆనుకొని ఉన్న పంతగాని శంకర్ మన్నెం పొలం కుంట వద్ద గురువారం జింకను చిరుతపులి చంపి తలను తినివేసింది. అటుగా వెళ్లిన గోపాల్ చనిపోయిన జింక మొండెంను చూసి ఫొటోలు తీశాడు. ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలిపి అటువైపుగా ఎవరూ వెళ్లొద్దని సూచించారు. అదేవిధంగా వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఈ కేవైసీ చేయించుకోవాలి

వీపనగండ్ల, ఫిబ్రవరి 15 : కేంద్రం రైతులకు అందించే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పంట పెట్టుబడి సాయం కోసం రైతులు సంబంధిత బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ చేసుకోవాలని ఏవో ఢాకేశ్వర్ గౌడ్ సూచించారు.

ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

మల్దకల్, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సరోజినిదేవి నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజిని దేవి నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆంగ్ల భాషాపై సరోజిని నాయుడు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జీ హెచ్ఎం సురేశ్, ఉపాధ్యాయులు జయప్రద, జ్యోతి, క్రాంతి కుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర బాస్కెట్‌బాల్ టోర్నీ ప్రారంభం

అయిజ, ఫిబ్రవరి 15: ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర బాస్కెట్‌బాల్ టోర్నీ గురువారం శుభారంభమైంది. ఉత్తనూర్‌లో నిర్వహిస్తున్న బాస్కెట్‌బాల్ టోర్నీకి తెలంగాణ, ఏపీకి చెందిన బాస్కెట్‌బాల్ క్రీడాకారులు, కోచ్‌లు తరలివచ్చారు. టోర్నీకి 6 బాలికల జట్లు, 12 బాలుర జట్లు తరలివచ్చినట్లు టోర్నీ కార్యదర్శి నీలిమ తెలిపారు. సామాజిక నవచైతన్యాలకు నాందిగా బాలబాలికలకు టోర్నీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ రెఫరీలు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైనవే ళ

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15: జిల్లా కేంద్రంలోని తెలుగు వాడ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా హరికృష్ణ, ఎంఈవోగా సింహాద్రి, హెచ్ఎంగా యామినితో పాటు మరో 15మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రమాదేవి, దానయ్య, శేఖర్, మురళీదర్‌గుప్తా, సురేశ్ ఉన్నారు.

స్వయంపరిపాలనది నోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అట్టహాసంగా అంతర్రాష్ట్ర పశుబల ప్రదర్శన పోటీలు

అయిజ, ఫిబ్రవరి 15: సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలనే సంకల్పంతో అంతర్రాష్ట్ర పశుబల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండలంలోని ఉత్తనూర్‌లో ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్రాష్ట్ర నాలుగు పళ్ల విభాగం పశుబల ప్రదర్శన పోటీలను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆరుగాలం రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా గడుపుతారని, ఏడాదికోసారి నిర్వహించే జాతర్లు, తిరునాళ్లలో పెంచి పోషించిన వృషభరాజముల బలాబలాలను తెలుసుకునేందుకు బలప్రదర్శన పోటీల్లో పాల్గొనేలా చేసి రైతులు మురిసిపోతారన్నారు. దివంగత బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నేత తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏటా తెలంగాణ, ఏపీ రాష్ట్రంలో ఎక్కడాలేని కనీవినీ ఎరుగని రీతిలో ఉత్తనూర్‌లో పశుబల ప్రదర్శన పోటీలు జరిగేవన్నారు. ఆయన ఆశయాల మేరకు పశుబల ప్రదర్శన పోటీలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నాలుగు పళ్ల విభాగం పోటీలకు తెలంగాణ, ఏపీకి చెందిన 22జతల వృషభరాజములు తరలివచ్చినట్లు దేవస్థాన కమిటీ పేర్కొంది. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

నేడు ఆరుపళ్ల విభాగం పోటీలు

ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరుపళ్ల విభాగం పశుబల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపింది. పోటీలకు తెలంగాణ, ఏపీకి చెందిన ఒంగోలు గోజాతి వృషభరాజములు తరలిరానున్నట్లు పేర్కొంది.

పశుబల ప్రదర్శనపై కేసు నమోదు

మండలంలోని ఉత్తనూర్‌లో ధన్వంతరి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన అంతర్రాష్ట్ర పశుబల ప్రదర్శనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. చట్టాలను అతిక్రమించి పశుబల ప్రదర్శనకు పూనుకున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు దాదాపు 20మందిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఉత్తనూర్‌లో పశుబల ప్రదర్శనలో పాల్గొన్న వృషభరాజములు

రమణీయం.. శ్రీవారి రథోత్సవం

- ఉత్తనూరులో మార్మోగిన గోవింద నామస్మరణ
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

అయిజ, ఫిబ్రవరి 15: భక్తుల గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, కండ్లు మిరుమిట్లు గొలిపే పటాకుల వెలుతురు మధ్య ధన్వంతరి వేంకటేశ్వరస్వామి రథోత్సవం రమణీయంగా సాగింది. మండలంలోని ఉత్తనూరు ధన్వంతరి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున 1:26 గంటలకు నిర్వహించిన రథోత్సవం వైభవంగా జరిగింది. రంగు రంగుల పూలు, విద్యుద్దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథోత్సవంపై శ్రీదేవీ, భూదేవీ సమేత ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆశీనులై భక్తులను అనుగ్రహించారు. రథోత్సవంపై ఆశీనులైన స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకుని తన్మయత్వం చెందారు. అంతకుముందు వేంకటేశ్వరస్వామి శేష వాహనంపై విహరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, దేవస్థాన కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా గుండ్ల భీమరాయుడి రథోత్సవం

మండలంలోని టీటీదొడ్డిలోని గుండ్ల భీమరాయుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గుండ్ల భీమరాయుడు రథోత్సవంపై ఆశీనులై భక్తులను కటాక్షించారు. గురువారం, ఉదయం ఒంటిగంటకు గుండ్ల భీమరాయుడి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకఅల ంకరణలో శ్రీదేవీ, భూదేవీ సమేత ధన్వంతరి వేంకటేశ్వరస్వామి

అలంపూర్ పుర కమిషనర్ బదిలీ

అలంపూర్, ఫిబ్రవరి 15: అలంపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య గజ్వేల్‌కు బదిలీ అయ్యారు. మహబూబాబాద్ నుంచి సరస్వతీ బదిలీపై అలంపూర్ మున్సిపల్ కమిషనర్‌గా రానున్నారు. రెండురోజుల్లో ఆమె బాధ్యతలు చేపట్టనున్నట్లు సిబ్బంది తెలిపారు.

అయిజ కమిషనర్‌గా సత్యబాబు

అయిజ, ఫిబ్రవరి 15: మున్సిపల్ కమిషనర్‌గా సత్యబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. పట్టణ ప్రజలు ఆస్తి పన్నులు, వృత్తి, వ్యాపార పన్నులను సకాలంలో చెల్లించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దేవన్నను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉండవెల్లి ఎంపీడీవోగా జబ్బార్

ఉండవెల్లి, ఫిబ్రవరి 15: ధరూర్ మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న జబ్బార్ ఉండవెల్లి ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆంజనేయరెడ్డి మానవపాడు మండలానికి బదిలీ అయ్యారు. ఎంపీడీవో జబ్బార్‌కు మండల పరిషత్ ఉద్యోగులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీవో పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి ఎంపీడీవోగా రమేశ్‌కుమార్

వడ్డేపల్లి, ఫిబ్రవరి 15: వడ్డేపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న రవీంద్ర వనపర్తికి బదిలీ కాగా ఆయన స్థానంలో ఇన్‌చార్జి ఎంపీడీవోగా రమేశ్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. రాజోలి మండలానికి రెగ్యులర్ ఎంపీడీవోగా ఉంటూ వడ్డేపల్లి మండలానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని ఎంపీవో తిరుపతన్న తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు సిబ్బంది శాలువా కప్పి స్వాగతం పలికారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఆంజనేయరెడ్డి

మానవపాడు, ఫిబ్రవరి15: మానవపాడు ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఆంజనేయరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఎంపీడీవోగా పనిచేసిన రమణారావు వనపర్తి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఈవోఆర్డీగా పనిచేస్తున్న ఆంజనేయరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

ఎంపీడీవోకు సన్మానం

ధరూరు, ఫిబ్రవరి 15 : ధరూరు నూతన ఎంపీడీవో మంజులకు ఎంపీపీ నజముున్నిసాబేగం స్వాగతం పలికి సన్మానించారు. ప్రస్తుత ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్ ఉండవెల్లి మండలానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల ఎంపీడీవో మంజుల బదిలీపై వచ్చారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆనంద్, కృష్ణమోహన్, కాంగ్రెస్ నాయకులు జాకీర్, రాజారెడ్డి, కిష్టన్న, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ ఎంపీడీవోగా హరికృష్ణ

మల్దకల్, ఫిబ్రవరి 15 : మల్దకల్ ఎంపీడీవోగా హరి కృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మండలకేంద్రంలోని స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ పనిచేస్తున్న కృష్ణయ్య సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు. అనంతరం ఎంపీడీవో కార్